UNIVERSITY OF CAMBRIDGE INTERNATIONAL EXAMINATIONS
General Certificate of Education Advanced Level

**TELUGU** **9690/02**

Paper 2 Reading and Writing **October/November 2009**

**1 hour 45 minutes**

Additional Materials: Answer Booklet/Paper

*5826033888*

**READ THESE INSTRUCTIONS FIRST**

If you have been given an Answer Booklet, follow the instructions on the front cover of the Booklet.
Write your Centre number, candidate number and name on all the work you hand in.
Write in dark blue or black pen.
Do not use staples, paper clips, highlighters, glue or correction fluid.

Answer **all** questions.
Write your answers in **Telugu** on the separate answer paper provided.
Dictionaries are **not** permitted.
You should keep to any word limits given in the questions.

At the end of the examination, fasten all your work securely together.
The number of marks is given in brackets [ ] at the end of each question or part question.

**ఈ సూచనలను ముందుగా చదవండి.**

మీకిచ్చిన సమాధాన పత్రంలోని ముఖపత్రం మీది సూచనలను పాటించండి.
నిర్దేశించిన స్థలాలలో మీ సమాధాన పత్రం/పత్రసంపుటి మీద మీ పేరు, కేంద్రం సంఖ్య, అభ్యర్థి సంఖ్య రాసి నింపండి.
ముదురు నీలం లేదా నలుపు రంగు సిరా కలాలనే వాడండి.
స్టేపిల్సు, పేపరు క్లిప్పులు, హైలైటర్లు, గ్లూ లేదా చెరుపుడు ద్రవాలు వాడకండి.

**అన్ని** ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
అందించిన సమాధాన పత్రంలో మీ సమాధానాలను **తెలుగులో** రాయండి.
పదకోశాలకు అనుమతి లేదు.
ప్రశ్నల్లో సూచించబడ్డ పదపరిమితిని పాటించండి.
పరీక్ష కాగానే సమాధాన పత్రాలను అన్నిటినీ ఒకటిగా గుదికూర్చి కట్టండి.
ప్రతి ప్రశ్నకు లేదా ప్రశ్నాంశానికి చివర [ ] కుండలీకరణం గుర్తుల్లో గుణాలు సూచించబడ్డాయి.

This document consists of **6** printed pages and **2** blank pages.

DC (LEO) 18700/1
© UCLES 2009
UNIVERSITY of CAMBRIDGE International Examinations

**[Turn over**

www.xtremepapers.net

## విభాగం 1

ముందుగా ఈ మొదటి పాఠ్యాన్ని చదివి, ఆ తరువాత అడిగిన ప్రశ్నలకు **తెలుగు**లో సమాధానాలు రాయండి.

### భాష

భాష మానవుణ్ణి తక్కిన ప్రాణికోటి నుండి వేరు చేస్తున్నది. భాష చేసే పని మన భావాలను /అభిప్రాయాలను ఇతరులకు తెలియజేయటం. కనుక భాష భావప్రకటనకు సాధనంగా పనిచేస్తున్నది అని చెప్పవచ్చు.

అయితే, ఈ భావప్రకటన మానవులకు మాత్రమే ప్రత్యేకమైన లక్షణమా? అని తరచిచూస్తే జంతువులు కూడా తమ అభిప్రాయాలను తక్కినవాటికి తెలియజేస్తాయి అని చెప్పవలసివస్తుంది. మన పెంపుడు కుక్కలు మనతో వాటి సంతోషాన్ని వ్యక్తం జేయటం, బాధను తెలియజేయటానికి ప్రయత్నించటం చూస్తూనే ఉంటాం.

ఇప్పుడు ఇంకొక కొత్త ప్రశ్న తలెత్తుతుంది. భాష భావప్రకటన సాధనం అయితే జంతువులలోని భావప్రకటన భాష లేకుండానే జరుగుతున్నదా? లేక జంతువులకు కూడా వాటివాటి భాషలు వాటికున్నాయా? అటువంటప్పుడు, భాష మానవుణ్ణి తక్కిన ప్రాణికోటి నుండి వేరు చేస్తున్నది అని ఎట్లా చెప్పగలం?

ఈ ప్రశ్నకు సమాధానంగా భాషాశాస్త్రవేత్తలు మానవుల భాషకు కొన్ని లక్షణాలు గుర్తించారు. అవి ఇతర ప్రాణుల 'భాష'లో లేకపోవటం కూడా గుర్తించారు. ఆ విధంగా, భాష అని అన్నప్పుడు అది మానవులు భావప్రకటన కొరకు ఉపయోగించే సాధనమైన తెలుగు, తమిళం, ఫ్రెంచి, ఇంగ్లీషు మొదలైన భాషలలో ఒకటి అని గ్రహించాలి. దీన్ని బట్టి జంతువుల భాష విషయంలో కూడా కుక్కభాష, పక్షిభాష అని మనం అంటున్నప్పటికీ అది మాటవరసకు 'భాష' అనటం మాత్రమే కాని, 'భాష' అంటే సాంకేతికంగా మానవుల భాషే అని స్పష్టం అవుతుంది.

భాషాశాస్త్రవేత్తలు భాషకు గుర్తించిన లక్షణాలలో ప్రధానమైనది భాషకు ఒక విధమైన నిర్మాణం ఉండటం. అంటే భాష ఒక పద్ధతిని అనుసరించి నిర్మించబడుతుం దన్నమాట. నిర్మించటం అన్నప్పుడు చిన్న చిన్న ముక్కలతో ఒక పెద్ద ముక్కను నిర్మించటం అని తెలుస్తుంది కదా! ఒక ఇల్లు నిర్మించాలి అంటే ఇటుకలు, ఇసుక, సిమెంటు, స్టీలు, చెక్క వంటి కొన్ని మూల పదార్థాలతో గోడలు, స్తంభాలు, కప్పు, కిటికీలు, ద్వారాలు, తలుపులు మొదలైనవి తయారౌతాయి; గదులు ఏర్పడతాయి; అవి అన్నీ కలిసి ఇల్లు అవుతుంది. ఆ విధంగా ఇంటి నిర్మాణం జరుగుతుంది. అట్లాగే భాషలో కూడా నిర్మాణం ఉంది అని ఈ కింది విధంగా చెప్పవచ్చు.

భాషలో వర్ణాలు ఉంటాయి. వర్ణాలు అంటే ఒక విధంగా అక్షరాలే! వర్ణాలతో – అంటే అక్షరాలతో పదాలు ఏర్పడతాయి. ఉదా. 'తె-లు-గు'. పదాలతో వాక్యాలు ఏర్పడతాయి. ఉదా. 'మన భాష తెలుగు'. కొన్ని వాక్యాలు కలిసి ఒక విషయాన్ని తెలిపే ప్రసంగం అవుతుంది. ఉదా. తెలుగు భాషను గురించిన ఒక వ్యాసం. ఈ కారణంగానే భాషలో 'నిర్మాణం' ఉన్నది అని చెప్పవచ్చు. ప్రతి భాషలోనూ వాక్యాలు ఏర్పడటానికి ఒక పద్ధతి ఉంటుంది. ఆ పద్ధతినే వ్యాకరణం అంటారు. ఒక్కొక్క భాషలో ఈ పద్ధతి ఒక్కొక్క విధంగా ఉంటుంది. అంటే ఏ భాష వ్యాకరణం ఆ భాషదే. ఉదాహరణకు ఇంగ్లీషు వాక్యంలో పదాలు 'కర్త-క్రియ-కర్మ' అనే క్రమంలో ఉంటాయి. ఉదా. **Ravi saw John**. తెలుగులో 'కర్త-కర్మ-క్రియ' అనే క్రమంలో ఉంటాయి. ఉదా. రవి జాన్‌ను చూశాడు. ఇంగ్లీషులో కర్త, క్రియ, కర్మ కాక అదనపు పదాలు చేరాలంటే అవి కర్మ తర్వాత చేరతాయి. ఉదా. **Ravi saw John yesterday**. అదే తెలుగులో అయితే అదనపు పదాలు

© UCLES 2009

www.xtremepapers.net

సాధారణంగా వాక్యంలో ఎక్కడైనా రావచ్చు కాని క్రియ మాత్రం చివరి పదంగానే ఉంటుంది. ఉదా. 'రవి నిన్న జాన్‌ను చూశాడు' లేదా, 'నిన్న రవి జాన్‌ను చూశాడు', లేదా 'జాన్‌ను రవి నిన్న చూశాడు'. మామూలుగా తెలుగులో క్రియ వాక్యం చివర ఉండటం సర్వసాధారణంగా కనిపించే లక్షణం. తక్కిన పదాల విషయంలో వరుస క్రమం ఖచ్చితంగా ఇట్లాగే ఉండాలి అనే నియమం తెలుగులో కనిపించదు. ఒక ఇంగ్లీషు వాక్యాన్ని తెలుగు లోకి అనువాదం చేసినప్పుడు మనకీ విషయం స్పష్టంగా తెలుస్తుంది.

ఈ విధంగా నిర్మాణం ఏ భాష కా భాషలో వేరువేరుగా ఉండటం వల్లనే ఇన్ని వేరువేరు భాషలు ఏర్పడి ఉన్నాయి. అందువల్లనే వాటిని వేరువేరుగా నేర్చుకోవాలి.

**1** దిగువ పేర్కొన్న అర్థవివరణలకు బాగా సరిపోయిన పదాలు/పదబంధాలు మీది పాఠ్యంలో ఉన్నాయి. వాటిని **x** తో గుర్తించండి.

మాదిరి: భావాలు

ఉత్తరం: భవితాలు ( ); తెలివితేటలు ( ); ఉద్దేశాలు (**x**)

(అ) తెలియజేయటం : తెలివి కలగజేయటం ( ); చెప్పటం ( ); తేలిక చెయ్యటం ( ) [1]

(ఆ) సాధనం : సాధించటం ( ); ఉపకారం ( ); పరికరం ( ) [1]

(ఇ) తరచిచూస్తే : ఆలోచిస్తే ( ); లోపలికి చూస్తే ( ); తెరచి చూస్తే ( ) [1]

(ఈ) చెప్పవలసివస్తుంది : చెప్పక తప్పదు ( ); చెప్పటానికి వస్తుంది ( ); చెప్పాలి అనిపిస్తుంది ( ) [1]

(ఉ) గ్రహించాలి : గుర్తుపెట్టుకోవాలి ( ); తెలుసుకోవాలి ( ); ఉపయోగించాలి ( ) [1]

[మొత్తం గుణాలు 5]

**2** కిందిగీట్లు గలవాటిని సూచించిన విధంగా భాషా రూపాలను మార్చి, వాక్యాలను సరిచేసి రాయండి.

మాదిరి: ప్రధానమైనది (పర్యాయరూపం)

ఉత్తరం: ముఖ్యమైనది

(అ) మానవుణ్ణి (బహువచనంలోకి మార్చి రాయండి.) [1]

(ఆ) భాష వేరు చేస్తున్నది అని చెప్పగలం. (వ్యతిరేకార్థంలోకి మార్చి రాయండి.) [1]

(ఇ) వాక్యాలు ఏర్పడతాయి. (క్రియను భూతకాలంలోకి మార్చి రాయండి.) [1]

(ఈ) ఈ విధంగా నిర్మాణం ఏ భాషకాభాషలో వేరువేరుగా ఉంటుంది. అందువల్లనే ఇన్ని భాషలు ఏర్పడి ఉన్నాయి. (రెండు వాక్యాలనూ ఒక వాక్యంగా కలిపి రాయండి.) [1]

(ఉ) వాక్యాలు ఏర్పడటానికి ఒక పద్ధతి ఉంటుంది. ('ఒక'కు బదులు 'కొన్ని' ఉపయోగించి వాక్యాన్ని మార్చి రాయండి.) [1]

[మొత్తం గుణాలు 5]



www.xtremepapers.net

**3** పై పాఠ్యంలోని వాక్యాలనే మక్కికి మక్కి దించకుండా కింది ప్రశ్నలకు **తెలుగు**లో మీ సొంత వాక్యాలలో సమాధానాలు రాయండి.

(ప్రతి ప్రశ్న చివర గుణాలు గుర్తించబడ్డాయి. భాషా పాటవానికి అదనంగా 5 గుణాలు ఉన్నాయి. వెరసి ఈ ప్రశ్నకు మొత్తం 15 + 5 = 20 గుణాలు.)

(అ) భాష చేసే పని ఏమిటి? దాన్ని బట్టి భాష ఎట్లా పనిచేస్తున్నది అని చెప్పవచ్చు? [2]

(ఆ) జంతువులు కూడా అభిప్రాయాలను తెలియజేస్తాయి అని ఎట్లా చెప్పగలం? [2]

(ఇ) పాఠ్యంలో తలెత్తుతుంది అని చెప్పిన కొత్త ప్రశ్న ఏది? [2]

(ఈ) మానవుల భాషలో నిర్మాణం ఉంది అని ఎట్లా చెప్పగలం? [3]

(ఉ) 'ఏ భాష వ్యాకరణం ఆ భాషదే' అనే అభిప్రాయాన్ని వివరించండి. [4]

(ఊ) మానవులలో వేరువేరు భాషలు ఉండటానికి కారణం ఏమిటి? [2]

భాషా పాటవానికి: 5

[మొత్తం గుణాలు 20]



www.xtremepapers.net

## విభాగం 2

ఇప్పుడు ఈ దిగువన ఉన్న రెండో పాఠ్యాన్ని చదివి, ఆ తరువాత అడిగిన ప్రశ్నలకు **తెలుగు**లో సమాధానాలు రాయండి.

### భాష : పరిమితులు

భాష అనే మాటకు ‘భాషించేందుకు – అంటే మాట్లాడేందుకు ఉపయోగ పడేది’ అని అర్థం. కనుక మనం మాట్లాడేది భాష. రాసేది లిపి. భాషలో పలికే ధ్వనులను రాయటానికి ఉపయోగించే రకరకాల గీతలే లిపి. రాసినవి చదవటానికి కూడా లిపి ఉపయోగపడుతుంది. భాష – లిపి ఒకటేనా అనే ప్రశ్నకు కాదు అని సమాధానం చెప్పాలి. అయితే రాసేదాన్ని కూడా భాష అనే అంటూ ఉంటాం. ఒక లిపిని చూసి ఇది తెలుగు అంటాం; వేరొక లిపిని చూసి ఇది ఇంగ్లీషు అంటాం. కాని, శాస్త్రీయంగా చెప్పాలంటే లిపి భాష కాదు. లిపి భాషకు ప్రతినిధి. ఒక భాషను ఏ లిపిలోనైనా రాయవచ్చు. ‘మైఁ జాతా హూఁ’ అని రాస్తే హిందీ. ‘హి ఏట్ ఎ బనానా’ అని రాస్తే ఇంగ్లీషు. ఇవి భాషలు. కాని తెలుగు లిపిలో రాశాం కనుక వీటిని తెలుగు అనటానికి వీలు లేదు. కనుక ‘లిపి’ భాష కాదు. ఏనుగు బొమ్మ ఏనుగు కానట్లే తెలుగు లిపి తెలుగు కాదు. భాష అర్థాన్ని ఇస్తుంది; లిపి చదవటానికి ఉపయోగ పడుతుంది. చదివిన తర్వాత చదవటం ద్వారా పలికిన ధ్వనులు ఇచ్చే అర్థం భాష అవుతుంది.

అయితే భాషకూ లిపికీ ఉన్న సంబంధం ఏమిటి? ఈ ప్రశ్నకు నేరుగా సమాధానం చెప్పాలంటే ప్రాతినిధ్య సంబంధం అని చెప్పవచ్చు. అంటే మనం మాట్లాడే మాటలకు రాసే మాటలు ప్రతినిధులు అన్నమాట! భాషలోని ధ్వనులకు లిపులు గుర్తులు. మనం తెలుగు లిపి అంటున్న దానిలో క్ అనే లిపి కకారం అనే ధ్వనికి గుర్తు. ‘క్’ను చూడగానే తెలుగు లిపి తెలిసినవారికి కకారం గుర్తుకు వస్తుంది. అట్లాగే, ‘ఏనుగు’ అని రాసిన లిపులను చూసినప్పుడు ‘ఏనుగు’ అనే మాట, ఆ మాట ద్వారా ఏనుగు అనే జంతువు గుర్తుకు వస్తాయి. లోకంలో ఉన్న వస్తువులకు మాట్లాడే ‘మాటలు’ గుర్తులు కాగా, మాటలకు రాసే అక్షరాలు గుర్తులు. అంటే సంకేతాలు.

భావ ప్రకటన సాధనం అయిన భాషకు రెండు పరిమితులు ఉన్నాయి. అవి స్థలపరిమితి, కాలపరిమితి. అంటే భాష ద్వారా మానవుడు తన భావాలను అక్కడికక్కడే, అప్పటికప్పుడే వ్యక్తం చేయగలడు. అంతే కాని, ఇక్కడ మాట్లాడిన మాట ఎక్కడో ఉన్నవారికి భావప్రకటన చేయలేదు. అదే విధంగా ఇప్పుడు మాట్లాడిన మాట మరికొంతసేపటికి వచ్చిన శ్రోతకు భావప్రకటన చేయలేదు. అంటే, భాష ద్వారా భావ ప్రకటన జరిగేటప్పుడు వక్త, శ్రోత ఒకే చోట ఒకే సమయంలో ఉండాలన్నమాట. వక్త శ్రోత ఇద్దరూ ఉన్న చోట, ఉన్న సమయంలో మాత్రమే భావప్రకటన సాధ్యమౌతుంది. ఇప్పుడు ఇక్కడ మాట్లాడిన మాటలు ఇక్కడికిక్కడే, ఇప్పటికిప్పుడే భావ ప్రకటన చేస్తాయి. అంతేకాని, స్థలాంతరంలోనూ, కాలాంతరంలోనూ – అంటే మరొక స్థలంలోనూ, మరొక కాలం (లేదా సమయం) లోనూ ఇప్పుడు ఇక్కడ ఆడిన మాటలు పని చెయ్యవు. కారణం ఏమంటే: నోటితో చెప్పిన మాటలు శ్రోతచేత ‘వినబడి’ ఆ తర్వాత గాలిలో కలిసిపోతాయి. అట్లా కాకుండా లిపి మాటను క్షరం లేనిదిగా – అంటే నాశనం కానిదిగా చేస్తుంది. అందువల్లనే లిపులను అక్షరాలు అన్నారు. అక్షర బద్ధమైన మాట స్థలపరిమితినీ కాలపరిమితినీ అధిగమించి పది కాలాలపాటు ఉంటుంది. ఎన్ని స్థలాలకైనా చేరుతుంది. కనుక లిపి భాషకు ప్రతినిధిగా పనిచేస్తూ, భావప్రకటనలో ‘ఇక్కడికిక్కడే’, ‘ఇప్పటికిప్పుడే’ అనే స్థల–కాల పరిమితులను దాటి భావాన్ని/సమాచారాన్ని లిఖితరూపంలో ఇతర స్థలాలలో ఉన్నవారికి, ఇతర కాలాలకు చెందినవారికి అందజేస్తున్నది.



www.xtremepapers.net

**4** కింది ప్రశ్నలకు **తెలుగులో** సమాధానాలు రాయండి. పాఠ్యంలోని వాక్యాంశాలనే మక్కికి మక్కి దించకుండా మీ సొంత వాక్యాలలో రాయండి.

(ప్రతి ప్రశ్న చివర గుణాలు గుర్తించబడ్డాయి. భాషాపాటవానికి అదనంగా 5 గుణాలు ఉన్నాయి. వెరసి ఈ ప్రశ్నకు మొత్తం 15 + 5 = 20 గుణాలు.)

(అ) భాష అంటే ఏమిటి, లిపి అంటే ఏమిటి? అవి ఎందుకు ఉపయోగపడతాయి? [2]

(ఆ) భాష, లిపి ఒకటి కావు అనటానికి ఆధారాన్ని వివరించండి. [3]

(ఇ) భాషలో ధ్వనులకు లిపులు గుర్తులు అన్నదాన్ని వివరించండి. [2]

(ఈ) భాషకు ఉన్న పరిమితులను గురించి రాయండి. [4]

(ఉ) లిపులను అక్షరాలు అనటానికి కారణం తెలపండి. [2]

(ఊ) లిపి చేస్తున్న పని ఏమిటి? [2]

భాషా పాటవానికి: 5

[మొత్తం గుణాలు 20]

**5** కింది ప్రశ్నకు **తెలుగులో** సమాధానం రాయండి. మీ సమాధానం 140 పదాల పరిమితికి మించరాదు.

ప్రశ్న: పైన ఇచ్చిన రెండు పాఠ్యాలలోని విషయం ఆధారంగా 'భాష – లిపి' అనే అంశం మీద ఒక వ్యాసం రాయండి. [15]

భాషా పాటవానికి: 5

[మొత్తం గుణాలు 20]



www.xtremepapers.net

**BLANK PAGE**



www.xtremepapers.net

**BLANK PAGE**

Permission to reproduce items where third-party owned material protected by copyright is included has been sought and cleared where possible. Every reasonable effort has been made by the publisher (UCLES) to trace copyright holders, but if any items requiring clearance have unwittingly been included, the publisher will be pleased to make amends at the earliest possible opportunity.

University of Cambridge International Examinations is part of the Cambridge Assessment Group. Cambridge Assessment is the brand name of University of Cambridge Local Examinations Syndicate (UCLES), which is itself a department of the University of Cambridge.



www.xtremepapers.net